**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | బుధవారం 12 జూన్ 2024 | పేజీలు : 4 వెల : రూ.2


## ఫ్రీ పథకాలపై పెట్టిన శ్రద్ధ.. ప్రజారోగ్య పరిరక్షణపై పెట్టండి

- కల్తీఫుడ్‌తో జనరేషన్లకు జబ్బు!
- డ్రగ్స్ కంటే భయంకరమైనవి కల్తీ ఆహార పానీయాలు
- ముందు తరాల భవిష్యత్ చీకటిమయమైపోయే ప్రమాదం ఉంది
- ప్రభుత్వ యంత్రాంగాన్ని పటిష్టపరిచి కల్తీ ఆహారంపై చర్యలు చేపట్టాలి

**డెస్క్ మన వార్త :** ఈ రోజుల్లో ఆరోగ్యంగా బతకడం గగనమైపోయింది. ఏ మద్యపానం, ధూమపానం, గుట్కా అలవాట్లు వంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రమాదకర రోగాల బారిన పడుతూ అతి తక్కువ వయస్సులోనే తనువు చాలిస్తున్నారు. ఇదివరకు 70-80 ఏళ్ల వయసుగల వారికి వచ్చే గుండె జబ్బులు ఇప్పుడు టీనేజ్ యువకుల నుండి, నడి వయసు వ్యక్తులకు వచ్చి మరణిస్తున్నారు. ఇక బీపీ, షుగర్ వ్యాధులకైతే వయసుతో సంబంధం లేకుండా పోయింది. క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య సైతం గణనీయంగా పెరిగిపోయింది. వీటన్నిటికి ప్రధాన కారణం కల్తీ ఆహారం. పిల్లలు తినే చాకోలేట్, ఐస్ క్రీమ్‌లతో పాటు.. అందరూ తాగే పాలు, పెరుగు, నీరు ఒక్కటేమిటి అన్ని ఆహార పదార్థాలు, పానీయాలు కల్తీమయమైపోయాయి. నకిలీ ఆహార పదార్థాలతో తరాలకు తరాలు జబ్బుల పాలయ్యే ప్రమాదం పొంచి ఉంది. మనం రోజూ ఎంతో ఇష్టంగా త్రాగే ఇరానీ



ఛాయ్.. ఎంతో చిక్కగా కనిపిస్తూ.. రుచిగా ఉంటుంది. అయితే.. దీని తయారీలో కొందరు హోటళ్ల యజమానులు జంతువుల కళేబరాల నుండి సేకరించిన ఎముకల పొడిని వినియోగిస్తున్నట్లు వార్తలు వెలుగులోకి వచ్చాయి. అత్యధిక శాతం టీ దుకాణాదారులు బల్క్‌గా, లూజ్‌గా లభించే ఏ బ్రాండ్‌కూ సంబంధం లేని టీ పొడినే వినియోగిస్తుంటారు. అయితే ఇలాంటి కొన్ని టీ పొడుల్లో హానికరమైన రంగులు కలుపుతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి.ఇక ఏదేని వంటకం కోసం




ఒకసారి మరిగించిన ఏ నూనెనైనా మరోసారి వినియోగించకూడదు. అయితే, మనం తరచుగా తినే బజ్జీలు, ఇతర తినుబండారాల తయారీల్లోనూ కల్తీ నూనె వినియోగం జరుగుతోందని చెప్పవచ్చు. హైదరాబాద్‌లోని ఓ ప్రఖ్యాతిగాంచిన బిర్యాని హోటల్లో మటన్‌కు బదులుగా కుక్క మాంసంతో బిర్యానీ తయారు చేసి వినియోగదారులకు పెట్టిన ఘటన మీడియా సాక్షిగా వెలుగులోకి వచ్చింది. పిల్లలు, పెద్దలు ఎంతగానో ఇష్టపడి తినే మరో వీధి తినుబండారం పానీ పూరి. దీన్ని అందించేవారు పానీ పూరీలో కలిపే నీటిలో మూత్రం కలుపుతున్న వీడియోలు ఆ మధ్య సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టాయి. ఎండాకాలంలో అందుబాటులోకి వచ్చే పుచ్చకాయకు ఇంజక్షన్ ద్వారా కృత్రిమ కెమికల్ రంగు, చక్కెర రుచిని అందించి అమ్ముతున్నారు కొందరు వ్యాపారులు. పిల్లలు, అమ్మాయిలు ఎంతో ఇష్టంగా తినే ఐస్ క్రీములు కెమికల్ మాయమైపోయాయి.ప్రస్తుత సమాజంలో మినరల్ వాటర్ ప్రతి ఇంట్లో నిత్యకృత్యమైపోయింది. ఇప్పుడు పేద ధనిక అనే తేడా లేకుండా అన్ని కుటుంబాలు మినరల్ వాటర్ వినియోగిస్తున్నాయి. దీంతో, మినరల్ వాటర్ తయారు చేసే వారి సంఖ్య పెరిగిపోయింది. అత్యధిక మినరల్ వాటర్ ప్లాంట్ల యజమానులు నిపుణులను నియమించుకోకుండా ఇష్టారీతిన మినరల్ వాటర్లో మోతాదుకు మించి కెమికల్స్ కలుపుతున్నారు. ఇలాంటి కల్తీ నీటి వినియోగం మూలంగా ఎముకలు పెలుసుబారి, కండరాల పటుత్వం పోతుందని నిపుణులు తెలుపుతున్నారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## ముఖ్యమంత్రి నుంచి అటెండర్ వరకు

- ప్రభుత్వ కార్యాలయాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు
- ఆఫీసులకు లేటుగా వచ్చి త్వరగా ఇళ్లకు వెళ్లిపోతున్నారని ఆరోపణలకు చెక్
- ఈ విధానంతో పనులల్లో వేగం పెరిగి సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయి



హైదరాబాద్ **మన వార్త** : రాష్ట్రంలో పాలన పైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోకస్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఆయన పలు కీలక నిర్ణయాలు తీసుకునే దిశగా సమాలోచనలు జరుపుతున్నారు. ఇప్పటికే రుణమాఫీ అమలు చేయడానికి పక్క ప్రణాళికతో అధికారులు సిద్ధం అవ్వాలని, ఆగస్టు 15వ తేదీన ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ చేసి తీరాలని ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి మరో సంచలననిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. ఉద్యోగుల సమయపాలన విషయంలో రేవంత్ రెడ్డి నిర్ణయం ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగుల సమయపాలన పై ఫోకస్ చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వ కార్యాలయాలలో బయోమెట్రిక్ అటెండెన్స్ అమలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం. అయితే మొదటగా సెక్రటేరియట్ నుండే దానికి శ్రీకారం చుట్టాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులు ఆఫీసులకు లేటుగా వచ్చి త్వరగా ఇళ్లకు వెళ్లిపోతున్నారని ఆరోపణలు ఉన్న నేపథ్యంలో ఉద్యోగుల సమయపాలన విషయంలో రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తుంది. సెక్రటేరియట్ నుండి బయోమెట్రిక్ విధానాన్ని తీసుకురావాలని ఆలోచన బయోమెట్రిక్ విధానం అమలులోకి వస్తే ఉద్యోగులు కూడా టైమింగ్ పాటిస్తారని అందరికీ అందుబాటులో ఉండి పని పైన ఫోకస్ చేస్తారని రేవంత్ భావిస్తున్నారు. దీని వలన పనులలో వేగం పెరగడం కారణంగా రాష్ట్రంలో సమస్యలు తొందరగా పరిష్కారం అవుతాయని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. ఈ క్రమంలోనే సెక్రటేరియట్ నుండి బయోమెట్రిక్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని రేవంత్ అనుకున్నట్టు సమాచారం. సెక్రటేరియట్ తర్వాత జిల్లాలలో బయో మెట్రిక్ విధానం ముఖ్యమంత్రి, మంత్రులు, సిఎస్, సెక్రటరీల నుంచి అటెండర్ వరకు ప్రతి ఒక్కరు బయోమెట్రిక్ విధానంలో తమ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేసేలా నిర్ణయం తీసుకుంటున్నట్టు తెలుస్తోంది. మొదట సచివాలయంలో ఈ విధానాన్ని అమలు చేసిన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలోనూ విస్తరించాలని ప్రభుత్వం భావిస్తుందని చర్చ జరుగుతోంది. రేవంత్ ఆలోచన కార్య రూపం దాలుస్తుందా? అయితే ఈ విధానం నామమాత్రంగా ఉద్యోగాలను చేసే ప్రభుత్వ ఉద్యోగులకు నిజంగా షాక్ అనే చెప్పాలి. ఇక ఈ విధానాన్ని వ్యతిరేకించే వారు, అంగీకరించే అధికారులు ఎందరు ఉంటారో మరి. విమర్శలు ఎదురైనా సరే ఇది చేసి తీరాలని రేవంత్ భావిస్తున్న క్రమంలో మరి రేవంత్ రెడ్డి ఆలోచన కార్యరూపం దాలుస్తుందా లేదా అన్నది భవిష్యత్తులో తేలనుంది.

## అనేక చిక్కుల్లో పడ్డ బీఆర్ఎస్



- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నోటీసులు

హైదరాబాద్ **మన వార్త** : లోక్ సభ ఎన్నికల్లో సైతం చతికిలపడిన బీఆర్ఎస్ కు మరో షాక్ తగిలింది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ కు నోటీసులు అందాయి. ఆయన సీఎంగా ఉన్న పదేళ్లలో విద్యుత్ కొనుగోళ్లు, ఒప్పందాలకు సంబంధించి నోటీసులు అందాయి. విద్యుత్ కొనుగోళ్లలో మీ పాత్ర ఏమిటి నోటీసుల్లో పవర్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. 2024, జూన్ 30వ తేదీ లోపు సమాధానం ఇవ్వాలని నోటీసుల్లో పవర్ కమిషన్ పేర్కొంది. పవర్ కమిషన్ నోటీసులపై కేసీఆర్ బృందం స్పందించిట్లు తెలిసింది. జూలై 30వ తేదీలోపు సమాధానం ఇవ్వటానికి సమయం కావాలని కేసీఆర్ కోరినట్లు కమిషన్ తెలిపింది. అయితే జూన్ 30వ తేదీలోపు సమాధానం చెప్పాలని కమిషన్ స్పష్టం చేసినట్లు సమాచారం. బీఆర్ఎస్ అధినేతకు నోటీసులు రావడంతో కింది స్థాయి శ్రేణులు ఆందోళన చెందుతున్నాయి. ఇప్పటికే కవిత జైలులో ఉన్నారు. రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ విచారణ సాగుతోంది. తాజాగా కేసీఆర్ కు నోటీసులు జారీ చేయడంతో ఏం జరుగుతుందోనని ఆందోళనగా ఉన్నారు. ఫోన్ ట్యాపింగ్ కు సంబంధించి కూడా బీఆర్ఎస్ పెద్ద సమస్య ఏర్పడే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి.

## గొర్రెల స్కామ్ దర్యాప్తులో స్పీడ్ పెంచిన ఏసీబీ అధికారులు




హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో గొర్రెల స్కామ్ దర్యాప్తులో ఏసీబీ అధికారులు స్పీడ్ పెంచారు. నిందితులను ఏసీబీ అధికారులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. రెండవరోజు మంగళవారం మాజీ పశు సంవర్ధక శాఖ ఎండీ రాంచందర్ నాయక్, ఓఎస్డీ కళ్యాణ్‌లను విచారించనున్నారు. మొదటిరోజు సోమవారం కస్టడీ విచారణలో రామచందర్.. నోరు మెదపలేదు.గొర్రెల స్కీము యూనిట్ కాస్ట్ పెంపు, దళారుల ప్రమేయంపై ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నారు. ఎవరి ప్రమేయంతో దళారి, భోగస్ కంపెనీతో గొర్రెలను రైతులకు కొనుగోలు చేసి ఇవ్వాలని ఆదేశించారన్న కోణంలో విచారణ కొనసాగుతోంది. రామచందర్, కళ్యాణ్‌లను ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారిస్తున్నారు. ఈరోజు కస్టడీ విచారణలో రాజకీయ నాయకుల పాత్ర, ఓఎస్డీ కళ్యాణ్ ఫైల్స్ తరలింపు, కాల్చివేత వీటన్నింటిపై ఏసీబీ అరా తీస్తోంది. కాగా జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న పశు సంవర్ధక శాఖ మాజీ ఎండీ రామ్ చందర్ నాయక్.. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాజీ ఓఎస్డీ కళ్యాణ్ కుమార్‌లను మూడు రోజులపాటు ఏసీబీ కస్టడీకి కోర్టు అనుమతించింది. దీంతో సోమవారం వారిని కస్టడీలోకి తీసుకుని అధికారులు విచారించారు. కాగా గొర్రెల స్కామ్‌లో ఇప్పటికే 10 మందిని నిందితులుగా గుర్తించి పలువురిని అరెస్ట్ చేశారు. మొదట రూ. 2.10 కోట్లు దారి మళ్ళినట్టు గుర్తించారు. పశు సంవర్ధక శాఖ మాజీ డైరెక్టర్ రామ్ చందర్ నాయక్ , ఓఎస్డీ కళ్యాణ్ అరెస్ట్‌తో రూ.700 కోట్ల స్కామ్ జరిగినట్లు ఏసీబీ గుర్తించింది. దీనికి సంబంధించి కీలక ఆధారాలు సేకరించింది. కస్టడీ విచారణలో కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

## అంబర్‌పేట ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా..

- **విమర్శించిన వారికి ఓటు ద్వారా గుణపాఠం చెప్పారు**
- **కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**



హైదరాబాద్ **మన వార్త** : అంబర్‌పేట నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులూ చేపట్టలేదని విమర్శలు చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నేతలకు ప్రజలు ఓటు ద్వారా సరైన గుణపాఠం చెప్పారని కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌గౌడ్, కోశాధికారి ఏ.సూర్యప్రకాషసింగ్, అధికార ప్రతినిధి ఏడెల్లి అజయ్‌కుమార్, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎక్కాల నందు, ఎక్కాల కన్నా తదితరులు కలిసి శాలువా, పూలబోకేతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అంబర్‌పేట ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, ఈ నియోజకవర్గ ప్రజలు అందించిన మెజారిటీతోనే ఎంపీగా రెండోసారి గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టబోతున్నానని అన్నారు.

## టీఎస్ ఎడ్‌సెట్ 2024 ఫలితాలు విడుదల

హైదరాబాద్ **మన వార్త** : టీఎస్ ఎడ్‌సెట్ 2024 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆర్ లింబాద్రి, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఇంచార్జి వీసీ నవీన్ మిట్టల్ కలిసి ఫలితాలను విడుదల చేశారు. ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో 96.90 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ విధానంలో మే 23వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ ప్రవేశ పరీక్షకు 87 శాతం మంది హాజరయ్యారు. టీఎస్ ఎడ్‌సెట్‌కు 33,879 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే వీరికి రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహించారు. సెషన్-1లో 16,929 మందికి గానూ 14,633 మంది, సెషన్-2లో 16,950 మందికి గానూ 14,830 మంది అభ్యర్థులు హాజరయ్యారు.

# పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి ఐదు డయాలసిస్ యూనిట్లుమంజూరి

**-ఫలించిన ఎమ్మెల్యే కూనంనేని కృషి**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూన్ 11 (మనవార్త ప్రతినిధి పాలుగున)**
పాల్వంచ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి ఫలించింది. నియోజకవర్గ పరిధిలోని రెండో ప్రధాన పట్టణమైన పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి డయాలసిస్ యూనిట్లుమంజూరి చేయాలని సంబంధిత శాఖ మంత్రికి, శాఖ రాష్ట్ర అధికారులపై వత్తిడి చేసిన ఫలితంగా ఐదు యూనిట్లతో కూడిన డయాలసిస్ కేంద్రాన్ని మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి ప్రస్తుతం జిల్లాకేంద్రంలోని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో ఐదు డయాలసిస్ మిషన్స్ మాత్రమే అందుబాటులో ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతుండటంతో, గుర్తించిన ఎమ్మెల్యే కూనంనేని గత మర్చి నెలలో లేఖ ద్వారా ప్రతుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ప్రభుత్వం స్పందించి పాల్వంచ ఆస్పత్రికి ఐదు మిషన్లు మంజూరి చేసింది. త్వరలో వీటి ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ఒక్కో రోగికి ఒక్కసారి డయాలసిస్ నిర్వహిస్తే రూ. 30 వేల నుంచి రూ. 50వేల వరకు ప్రైవేటు ఆస్పత్రిలో వెచ్చించాల్సిన పరిస్థితిని అధిగమించి ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ సేవలు అందుబాటులోకి రావడంతో నిరుపేదలైన డయాలసిస్ రోగులకు ఊరట లభించినట్లైది. తన విజ్ఞప్తి, లేఖలపై స్పందించి ఐదు మిషన్లు మంజూరు చేయడంపట్ల రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి అధికారులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం జిల్లా ప్రధాన ఆస్పత్రికి మరో ఐదు యూనిట్లు మంజూరి కోసం ప్రభుత్వంపై వత్తిడి తెస్తున్నట్లు, త్వరలో అదనపు యూనిట్లు మంజూరు అవుతాయని తెలిపారు. పేద వర్గాలకు వైద్య సేవలందిస్తున్న ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించినట్లు కూనంనేని తెలిపారు.

## ఎస్పి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా డీఎస్పీ నాగేంద్ర చారి



**వేములవాడ, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో గురువారం సిరిసిల్లలో జరిగే మెగా జాబ్ మేళాను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వేములవాడ డిఎస్పి నాగేంద్ర చారి ఒక ప్రకటనలో తెలిపారు. మరి ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులకు ఇది సువర్ణ అవకాశమని పేర్కొన్నారు.

# ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే



**శంకరపట్నం,జూన్ 11(మన వార్త ప్రతినిధి నేరెల్ల సంతోష్)**
రేణుకా ఎల్లమ్మ తల్లి అమ్మవారి దయ అందరిపై ఉండాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం శంకరపట్నం మండలంలోని కేశవపట్నం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ తల్లి జాతర ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రేణుక ఎల్లమ్మ తల్లి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు తిరుపతి గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ ఇసామోద్దీన్, కేశవపట్నం గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, గౌడ సంఘం అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు గౌడిశాల ఎల్లయ్య గౌడ్,గౌడిశాల ప్రవీణ్, మహమ్మద్ షారుక్,ప్రశాంత్, బొంగోని తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో గంజాయిని కాల్చి బూడిద చేసిన పోలీసులు



**వేములవాడ, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
నిషేధిత గంజాయిని శాస్త్రీయ పద్ధతిలో తగులబెట్టే ప్రక్రియలో పాల్గొన్న డిస్ట్రిక్ట్ డ్రగ్స్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. మరియు సభ్యులు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,కమిటీ సభ్యులులి సిరిసిల్లలోని రగుడు వద్ద గలా డంప్ యాడ్ నందు జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లో నమోదు కాబడిన 41 కేసులలో స్వాదీనపరచుకున్న 36 కిలోల 436 గ్రాముల నిషేధిత గంజాయిని జిల్లా ఎస్పీ గారి ఆధ్వర్యంలో శాస్త్రీయ పద్ధతిలో తగులబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజాన్ని పీడిస్తున్న అతి పెద్ద సమస్య గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలుగా మారి తమ అమూల్యమైన భవిష్యత్తును చేజేతులా నాశనం చేసుకుంటున్నారని అన్నారు. జిల్లాలో గంజాయి రవాణాను పోలీసులు సమర్థవంతంగా నిరోధిస్తున్నారని అన్నారు. జిల్లాలోని పోలీసుల స్వాధీనంలో ఉన్న మిగతా గంజాయిని కూడా విడతల వారీగా చట్ట ప్రకారం తగులబెట్టుట జరుగుతుందని తెలియజేసారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారిపై పీడీ యాక్టులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎస్పీ వెంట అదనపు చంద్రయ్య,డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.ఐ యాదగిరి, టౌన్ సి.ఐ రఘుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందు జాగ్రత్తలపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్



**వేములవాడ, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్క మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డీ సీతక్క ఆదేశించారు. హైదరాబాద్ నుంచి వర్షాకాలం నేపథ్యంలో చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలు, స్కూల్ యూనిఫామ్స్ తయారీపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్లు, జిల్లా పంచాయతీ, మిషన్ భగీరథ, డి ఆర్ డి ఓ అధికారులతో సమీక్ష నిర్వహిం చారు. ఈ సందర్భంగా ముందు జాగ్రత్త చర్యలపై మంత్రి దిశా నిర్దేశం చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు అధికంగా ప్రభలే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. వ్యాధులను నియంత్రణకు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. మంచినీటి ట్యాంకులను తరచూ శుభ్రపర

చాలని ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెత్తాచెదారం పేరుకుపోకుండా చూడాలని పేర్కొన్నారు. డ్రైనేజీల్లో నీరు నిల్వ ఉండకుండా వెంట వెంటనే సిల్ట్ తొలగించాలని, ఈ మేరకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నల్లాల వద్ద, బోర్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాలని తెలిపారు. దోమల నియంత్రణకు కృషి చేయాలని, విష జ్వరాలు, వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. మంచినీటి ట్యాంకుల్లో ఎప్పటి కప్పుడు బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని పేర్కొన్నారు. గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. ఉరుములు, మెరుపుల సమయంలో తీసుకోవలసిన జాగ్రతలు నీటికి దూరంగా ఉండాలని, ఎత్తయిన భవనాలు, చెట్లకు దూరంగా ఉండాలని, విద్యుత్ పరికరాల వాడకం నివారించాలని, విద్యుత్ పరికరాల కనెక్షన్లు డిస్కనెక్ట్ చేయాలి వైర్ పరికరాలను ఉపయోగించవద్దు ఉదాహరణకి ల్యాండిలైన్ ఫోన్లు లేదా టెలివిజన్ వంటివని వివరించారు పిడుగుపాటు సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించవద్దు, ఇనుప కడ్డీలున్న గొడుగులను ఎప్పుడూ ఉపయోగించవద్దు పిడుగుపాటుకు గురైన వారికి వెంటనే వైద్య నిపుణులు చేరుకునే ముందు ప్రథమ చికిత్స అందించాలని, ప్రాణాలను కాపాడుతుందని పేర్కొన్నారు. పిడుగుపాటుకు గురైన వ్యక్తిని తాకడం సురక్షితమని, పిడుగుపాటుకు గురైన వ్యక్తులు ఎటువంటి విద్యుత్ ఛార్జీని కలిగి ఉండదు మరియు వారిని సురక్షితంగా తాకవచ్చుని తెలిపారు. వికలాంగులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలి. అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లడానికి రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# వేములవాడ రూరల్ గ్రామాల్లో జాబ్ మేళా పై అవగాహన కల్పించిన ఎస్సై మారుతి



**వేములవాడ, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం బాలరాజుపల్లి వెంకటంపల్లి గ్రామాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జాబ్ మేళా ప్రచారం ఎస్ ఐ మారుతి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు గ్రామాల యువకులు చెడు వ్యసనాలకు పాల్పడకుండా సిరిసిల్ల కళ్యాణ లక్ష్మి ఫంక్షన్ హాల్ లో 13వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎస్ ఐ మారుతి గ్రామస్తులకు తెలియజేశారు. యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని వారు అవగాహన కల్పించారు. ప్రతి గ్రామానికి తిరుగుతూ 60 కంపెనీల సహాయంతో సుమారు 1000 కి పైగా జాబ్స్ తో యువతీ యువకులకు జాబ్ అందించాలని ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా యువతి యువకులు జాబ్ మేళాలో పాల్గొనాలని, వారి సర్టిఫికెట్లు తీసుకొని రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# ప్రజాసేవలో విశాఖ ట్రస్ట్ కు రెండున్నర దశాబ్దాలు...

**-దివంగత కాక వెంకటస్వామి ఆలోచనల నుండి పుట్టిన విశాఖ ట్రస్ట్**
**-సేవలకు సెల్యూట్ చేస్తున్న ప్రజలు**



**మంచిర్యాల్ , జూన్ 11 (మన వార్తా ప్రతినిధి )**
దివంగత కాక వెంకటస్వామి నేతృత్వంలో ప్రారంభించిన విశాఖ చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సంస్థ సేవలు రెండున్నర దశాబ్దాలకు చేరుకుంది. 19 99లో ప్రారంభించబడిన ఈ ట్రస్టు సేవలు ప్రజల అండగా నిలుస్తున్నాయి. రాజకీయాల కు అతీతంగా పట్టణాలు గ్రామాలు అనే తేడా లేకుండా ట్రస్టు సేవలు నిర్విరామంగా కొనసాగుతూ ఉన్నాయి. తాము ఈ స్థాయికి చేరడానికి ప్రధాన కారణమైన ప్రజలకు ఏదో ఒక సేవ చేయాలి అనే సంకల్పంతో ప్రజల మనిషి దివంగత నేత కాకా వెంకటస్వామి ఈ ట్రస్టును ఏర్పాటు చేశారు అని కుటుంబ సభ్యులు చెబుతూ ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ఈ ట్రస్టు ద్వారా విద్య అభివృద్ధి కోసం పాఠశాలలకు బెంచీలు అందజేస్తున్నారు. అంతేకాకుండా తాగునీటితో అల్లాడుతున్నటువంటి ప్రజలకు సురక్షిత త్రాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. అదేవిధంగా విశాఖ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా బోర్ వెల్స్ వేయిస్తున్నారు. ఎంతటి ఖర్చులకైనా వెనకాడకుండా ప్రజాసేవ కు పాటుపడుతున్నారు.



మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు కు విద్యా బోధన ఇబ్బందిగా మారింది భావించి కాంట్రాక్టు టీచర్ల ఏర్పాటు చేసి వారికి ట్రస్టు ద్వారా వేతనాలు కూడా చెల్లించిన సందర్భాలు ఉన్నాయి. ప్రజల కోసం ఈ ట్రస్ట్ కు సంబంధించి ఒక పెద్ద వ్యవస్థ పనిచేసే విధంగా చర్యలు చేపడుతూ ఉన్నారు. తన తండ్రి ఆశయాన్ని బ్రతికున్నంత కాలం కొనసాగించాలని ఏకైక లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతూ ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ట్రస్టు ద్వారా దాదాపు 100 కు పైగా భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహాలను కూడా పంపిణీ చేశారు. అంతేకాకుండా ఇతర మహనీయుల విగ్రహాలను కూడా అందజేశారు. ఒకవైపు ఎమ్మెల్యేగా మరోవైపుచారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకునిగా ప్రజలలో ఒక్కడిగా పనిచేస్తూ ఉన్నారు. గత సంవత్సరం వర్షాకాలంలో పాఠశాలకు వెళ్లేవిద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని తెలిసి గొడుగులు కూడా అందజేశారు. ఎంత సంపాదించావు అన్నది ముఖ్యం కాదు ప్రజలకు ఎంత సేవ చేసామన్నదే ప్రమాణికమని అక్షర సత్యాన్ని ట్రస్ట్ సేవల ద్వారా కాకా కుటుంబం నిరూపిస్తుంది. తన తండ్రి దివంగత కాక వెంకటస్వామి ఆశయాన్ని ఆలోచనలను కొనసాగిస్తూనే ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటస్వామి తెలిపారు. పరుల కోసం పాటుపడని నరు డి బ్రతుకు ఎందుకని ఓ మహాకవి రాసిన గీతాన్ని ఆచరణలో పాటించాలని ఒకే ఒక లక్ష్యంతో పనిచేస్తున్నారని తెలిపారు.

# మహిళలు బాగుంటేనే సమాజం బాగుంటుంది.



**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి):**
ఆరోగ్య సంరక్షణ కోసం మెస్ స్టడ్ కప్స్ ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని బాలవికాస ప్రతినిధి కోఆర్డినేటర్ వసంత సూచించారు. అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాలవికాస సంస్థ ఆధ్యర్యంలో మెన్సువల్ కప్ ల ఉపయోగం,వ్యక్తిగత పరిశుభ్రత గురించి అమెజాన్ వారి ఆర్థిక సహాయంతో బాలవికాస సంస్థ ఆధ్యర్యంలో జమ్మికుంటలోని కృషి విజ్ఞాన కేంద్రంలో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సుకు బాల వికాస ప్రతినిధి సంధాన కర్త వసంత హాజరై మాట్లాడారు.మానవ మనుగడను శాసించే పనిత్రమైన, ఓ సహజ ప్రక్రియ ఋతుస్రావం అని అన్నారు.మహిళలు బాగుంటేనే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. మహళలు సెలసరి సమయంలో ఉపయోగించే ప్యాడ్స్ వల్ల క్యాన్సర్ పాటు రకరకాల వ్యాధులు సోకే అవకాశం ఉంటందన్నారు. పైగా ఇవి భూమిలో కరగడానికి అనేక సంవత్సరాలు పడుతుందని, అలాకాదని కాల్చితే పర్యావరణ కాలస్యం ఏర్పడుతుందని తెలిపారు. సెలసరి ప్యాడ్స్ ఉపయోగించడం ద్వారా మహిళల ఆరోగ్యానికే కాదు,పర్యావరణానికి కూడా ప్రమాదమన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఋతుస్రావ సంబంధమైన అలవాట్లను మార్చుకోవాలన్నారు. మెన్సువల్ కాప్స్ఆరోగ్యానికి ఎంతో మంచిదన్నారు. ఇవి సురక్షితం, ఆరోగ్యమని నెలనెలా ప్యాడ్స్ కొనాల్సిన అవసరం ఉండదన్నారు. మహళల ఆరోగ్యం, డబ్బు, పర్యావరణ పరిరక్షణ సౌకర్యం ఈ నాలుగు అంశాలను దృష్టిలో ఉంచుకొని మెనుస్టువల్ క్యాప్స్ ఉపయోగించుకోవాలని సూచించారు. వ్యక్తిగత పరిశుభ్రకం పాటించి సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. అనంతరం 150 మందిమహిళలకు మెనుస్ట్రువల్ క్యాల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస జమ్మికుంట కేంద్రం మేనేజర్ పబ్బు సులోచన, బాల వికాస కోఆర్డినేటర్స్ కే.సుమలత ఏ స్వాతి. కేవికే శాస్త్రవేత్త ప్రశాంతి, మహళలు పాల్గొన్నారు.

# అవగాహన రహిత ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి..

**- బూడిదతో రాజకీయం చేసే కౌశిక్ రెడ్డిని చూసి జనాలు నవ్వుకుంటున్నారు.**
**- ముఖ్యమంత్రి,మంత్రి పై నిరాదారణ అరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం,ఖభర్దర్.**
**- రెడ్ బుక్ ఓపెన్ చేస్తే మొత్తం మీ పేర్లే ఉంటాయి.**
**- సెంటిమెంటు డైలాగులు కొట్టి ఎమ్మెల్యేగా గెలిచిన నువ్వు ఐరన్ లెగ్ గా గుర్తింపు తెచ్చుకున్నవ్.**
**–ఇంచార్జి వొడితల ప్రణవ్.**

**జమ్మికుంట, జూన్ 11( మన వార్త ప్రతినిధి)**




గత రెండు రోజులుగా హుజురాబాద్ లో ఫ్లె అష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డిని చూసి సొంత పార్టీ నేతలు,హుజురాబాద్ ప్రజలు నవ్వుకుంటున్నారని,ఎమ్మెల్యే పదవే తన ప్రవర్తన పట్ల సిగ్గు పడుతుందనీ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కౌశిక్ రెడ్డి తీరు చూసి హుజురాబాద్ ప్రజలు సిగ్గుతోతలదించుకుంటున్నారని,.ఫ్లైయాష్ పై ఆరోపణలు చేస్తున్న కౌశిక్ రెడ్డికి ఆ ప్రాజెక్టు వ్యయం 40 కోట్లు అయితే దాన్ని 100 కోట్లుగా చిత్రీకరుస్తున్నాడని కనీస అవగాహన లేని వ్యక్తి కౌశిక్ రెడ్డి అని ధ్వజమెత్తారు.కేంద్ర సంస్థ అయిన ఎన్టీపీసీ ద్వారా ఫ్లై ఆష్ వస్తుందనే విషయం కూడా తెలియని ఎంఎల్ఏ అని,పొల్యూషన్ కంట్రోల్ బోర్డు దానికి అనుమతి ఇచ్చిన తర్వాతనే వేస్ట్ మెటీరియల్ సరఫరా చేస్తారని రాష్ట్ర ప్రభుత్వానికి దానికి సంబంధం లేదు అది తెలుసుకోవాలని అన్నారు.కౌశిక్ రెడ్డికి మొన్నటి ఎంపీ ఎన్నికలలో మూడో స్థానానికి పడిపోగానే మతి స్థిమితం కోల్పోయాడని అందుకే ఇలాంటి చిల్లర అరోపణలు చేస్తున్నాడని అన్నారు.స్వయంగా లారీల సంస్థ ఓనర్ లు వీడియోలు పెట్టీ మా పొట్ట కొట్టుకండి,రోజువారీ మాకు వచ్చే కనీస ఆదాయాన్ని దెబ్బ తీయకండి అని భాదతో చెప్తున్నా అంతేకాకుండా ఫ్లైయాష్ కి వే బిల్ ఉండదనే,కనీస అవగాహన పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు.కౌశిక్ రెడ్డి హుజురాబాద్ ఎంఎల్ఏ నా ఆర్టీఐ ఉద్యోగినా అని ప్రశ్నించారు.గ్రానైట్,ఇసుక బండ్లు చెక్ చేసుకునే ఉద్యోగం చేసుకుంటే మంచిదని గత ప్రభుత్వం ఉన్నప్పుడు డబ్బులు తీసుకొన్న అదే అలవాటులో అందరినీ బెదిరించి డబ్బులు వసూలు చేయాలని చూస్తున్నాడనీ దాంట్లో భాగంగానే ఇలా చేస్తున్నాడని అన్నారు.ఆరోపణలు చేసే కౌశిక్ రెడ్డికి మొత్తం లారీ వెయిట్ 70 టన్నులు ఉంటుంది.అలాంటిది 100 టన్నులు అని అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నాడనీ, ఫ్లై ఆష్ స్కాం అనే ఎమ్మెల్యే కి దానికి సంభందించిన ఆధారాలు ఎక్కడ ఉన్నాయో వాటి ఆధారాలు చూపెట్టలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిచిన నీవు ఐరన్ లెగ్ అని అన్నారు.లారీ అసోసిషన్ దగ్గర డబ్బులు అడిగిన మాట నిజం కాదా అని ప్రశ్నించారుఇకనైనా పద్ధతి మార్చుకోవని లేకపోతే హుజురాబాద్ లో తీవ్ర పరిణామాలు ఏర్పడుతాయని అన్నారు. ఈ సమావేశంలో సొల్లు బాబు, కొల్లిపాక శంకర్, సందమల్ల బాబు, వేములపుష్పలత,లావణ్య, కాజీపేట శ్రీనివాస్,తిరుపతి, కొల్లూరి కిరణ్, సదయ్య, పొనగంటి మల్లయ్య, రమేష్,సాయిని రవి, రాజేశ్వరరావు,రాధ,సుశీల, మహేశ్వరి, లక్ష్మి, కరిమ, తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింగరేణిలో కారుణ్య నియామకం కింద ఉద్యోగంలో చేరే డిపెండెంట్ల

# వయోపరిమితి పెంచిన ఘనత తమ ప్రభుత్వందే



**–ఐఎన్టియుసి బెల్లంపల్లి రీజియన్ అధ్యక్షులు కాంపల్లి సమ్మయ్య**

**మంచిర్యాల జూన్ 11 ( మన వార్త ప్రతినిధి )**
మందమర్రి మంగళవారం స్థానిక ఐఎన్టిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో డిపెండెంట్ లకు 35 సంవత్సరాల పరిమితి ఉండగా దీనిని 40 సంవత్సరాలు పెంచాలని తమ యూనియన్ సెక్రటరీ జనరల్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ ప్రభుత్వాన్ని యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు .అంతే కాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి బట్ట విక్రమార్కలు సింగరేణి సి ఎం డి కి ఆదేశాలు జారీ చేశారని దీనితో సింగరేణి సి అంటే ఏమిటి బలరాం సైతం 40 సంవత్సరాలు పెంచుతూ సర్కులర్ జారీ చేయడం జరిగిందని చెప్పారు. గతంలో తామ గుర్తింపు సంఘం గా ఉన్న కాలంలోనే సింగరేణి ఉద్యోగులకు అనేక హక్కులు అమలు చేయడంతో పాటు సంక్షేమానికి పెద్దపీట వేశామని చెప్పారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వమే ఉండడం వల్ల తమ యూనియన్ అగ్రనేత జనక్ ప్రసాద్ ఎప్పటికప్పుడు కార్మికుల ఆర్థిక ప్రయోజనాలతో పాటు సంక్షేమం గురించి ప్రభుత్వాన్ని కోరుతున్నారని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో సింగరేణికి పెద్దపీట వేయడంతో పాటు ఉద్యోగుల అభివృద్ధి కూడా బాటలు వేస్తున్నారని అన్నారు. కార్మికులకు సంబంధించి సొంత ఇంటి కల విషయంలో ప్రభుత్వంతో తమ అధినేత జనకప్రసాద్ మాట్లాడుతున్నారని దీనిని కూడా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టిని ప్రభుత్వం కూడా పెట్టబోతుందని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో నాయకులు పుల్లూరు లక్ష్మణ్ పి వెంకటస్వామి రాములు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుడు చెంతకు వచ్చి ప్రాణాలు కోల్పోయిన యువకుడు..



**వేములవాడ, జూన్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వచ్చిన జనగామ జిల్లాకు చెందిన బొట్ల వినయ్ కుమార్(30) అనే యువకుడు అకస్మాత్తుగా గుండె పోటుతో మృతి చెందాడు. సోమవారం రాజన్నను దర్శించుకున్న వినయ్ కుమార్ కుటుంబ సభ్యులు మంగళవారం బద్ది పోచమ్మ ఆలయానికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ఛాతీలో మంటగా ఉందని కుటుంబ సభ్యులకు తెలిపిన వినయ్ కుమార్ సమీపంలోని మెడికల్ దుకాణానికి వెళ్లి ఓ.ఆర్.ఎస్ తీసుకుని తిరిగి వస్తున్న తరుణంలో అక్కడిక్కడే కుప్పకూలిపోయాడు దీంతో వెంటనే స్పందించిన స్థానికులు అంబులెన్స్ సాయంతో సమీపంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే వినయ్ కుమార్ మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. యువకుడి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

# భక్తిశ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి బోనాలు...



**–ప్రజలందరిని చల్లంగా చూడు తల్లి**
**–కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, జూన్11( మన వార్తా ప్రతినిధి )**
జమ్మికుంట పట్టణంలో మంగళవారం గౌడ కులస్తుల అధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హాజరై మహిళలతో కలిసి బోనం ఎత్తారు.జమ్మికుంట గౌడ కులస్తుల ఆరాధ్యదైవం శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలకు మహిళలు పెద్ద పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపుగా వెళ్లారు. జమ్మికుంట గాంధీ చౌరస్తా నుండి రంగమ్మపల్లి శివారులోని ఎల్లమ్మ గుడి వద్దకు బోనమెత్తుకొని వెళ్లి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి నైవేద్యాలు సమర్పించారు. దారిపొడవునా పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలతో కనువిందు చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో రేణుక ఎల్లమ్మ కళ్యాణం జరిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీ వాసులు, భక్తులు, మహిళలు తదితరులు ఉన్నారు.

## తమ ప్రభుత్వ హయాంలో సింగరేణికి పెద్దపీట



**మంచిర్యాల్ జూన్ 11 (మన వార్త ప్రతినిధి )**
సింగరేణిలో కారుణ్య నియామకం కింద ఉద్యోగంలో చేరే డిపెండెంట్ల వయోపరిమితి పెంచిన ఘనత తమ ప్రభుత్వం అన్నారు.సింగరేణిలో పనిచేయని కంప్యూటర్లతో ఇబ్బందులు పడుతున్న క్లర్కులు. ఏ టు సి బ్రాంచ్ కార్యదర్శి సాలేంద్ర సత్యనారాయణ. సింగరేణి వ్యాప్తంగా పనిచేయునటువంటి కంప్యూటర్లతో క్లర్కులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే యాజమాన్యం నూతన కంప్యూటర్లను కొనుగోలు చేయాలని ఏఐటిసి బ్రాంచ్ కార్యదర్శి సాలేంద్ర సత్యనారాయణ కార్యదర్శి భీమనాథుని సుదర్శన్లు తెలిపారు. మంగళవారం స్థానిక ఏఐటి యుసి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ చాలా సంవత్సరాల క్రితం కొనుగోలు చేసిన కంప్యూటర్లు ప్రస్తుతం పనికిరాకుండా పోయాయని వాటిని మరమ్మతుల పేరిట వేల రూపాయలు ఖర్చు చేయడం సరికాదన్నారు. వాటి స్థానంలో నూతన కంప్యూటర్లను కొనుగోలు చేస్తే క్లారుకులకు ఉద్యోగులకు సులువుగా పనులవుతాయని తెలిపారు. ఆయా ఏరియాలలో ప్రతిరోజు ఏదో ఒక కార్యాలయంలో కంప్యూటర్లు పనిచేయడం లేదని ఫిర్యాదు చేయడం వెంటనే వాటిని మరమ్మతులు చేయడం పరిపాటిగా మారిందని తెలిపారు. గనుల డిపార్ట్మెంట్లలో ఉద్యోగుల మాస్టారు నమోదు చేయడం నుండి మొదలుకొని రోజువారి ఉత్పత్తి ఉత్పాదకత లారీల ద్వారా బొగ్గు ట్రాన్స్పోర్ట్ ఆసుపత్రి బుక్కుల నమోదు అనేక ఉద్యోగుల అధికారుల సంబంధించిన వాటిని కంప్యూటర్లో పొందుపరుస్తారని దీన్ని దృష్టిలో పెట్టుకొని నూతన కంప్యూటర్లను తక్షణమే కొనుగోలు చేయాలని తెలిపారు. దీనిపై త్వరలోనే అన్ని జిఎంలకు వినతులు అందజేస్తామని చెప్పారు.

# రాజ్‌తరుణ్‌తో అందుకే సినిమాలు చేయలేదు..



**మన వార్త** షార్ట్ ఫిలిమ్స్ నుంచి ల్లోకి వచ్చిన వారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారిలో చాందిని చౌదరి ఒకరు. హీరోయిన్ గా మంచి అవకాశాలు అందుకుంటూ లు చేస్తూ రాణిస్తుంది ఈ చిన్నది.ల్లోకి రాక ముందు చాలా షార్ట్ ఫిలిమ్స్ లో నటించింది చాందిని. కేటుగాడు తో హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది ఈ చిన్నది. అంతకు ముందు కొన్ని ల్లో చిన్న చిన్న పాత్రల్లో నటించి మెప్పించిది ఈ బ్యూటీ. లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ ల్లో కనిపించింది ఈ బ్యూటీ ఆతర్వాత హీరోయిన్ గా బ్యాక్ టు బ్యాక్ లు చేస్తుంది. కాగా సుహాస్ తో కలిసి కలర్ ఫోటో అనే చేసింది. ఈ మంచి విజయాన్ని అందుకుంది. ఏకంగా ఈ కు జాతీయ అవార్డు కూడా వచ్చింది. ఈ లో తన నటనతో ప్రేక్షకులను మెప్పించింది.ఆ తర్వాత చాలా లు చేసింది. రీసెంట్ గా గామి అనే తో హిట్ అందుకుంది ఈ బ్యూటీ. అయితే చాందిని తోపాటు షార్ట్ ఫిలిమ్స్ నుంచి ల్లోకి వచ్చిన వారిలో రాజ్ తరుణ్ కూడా ఒకరు. చాందిని, రాజ్ తరుణ్ ఇద్దరూ కలిసి చాలా షార్ట్ ఫిలిమ్స్‌లో నటించారు. ఈ ఇద్దరూ కలిసి కనిపించలేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో చాందిని చౌదరికి ఇదే ప్రశ్న ఎదురైంది. ఎందుకు రాజ్ తరుణ్ తో కలిసి నటించలేదు అన్న ప్రశ్నకు చాందిని ఇంట్రస్టింగ్ కామెంట్స్ చేసింది. రాజ్ తరుణ్ తో కలిసి నటించకపోవడానికే ప్రత్యేక కారణం అంటూ ఏది లేదు. రాజ్ తరుణ్ తో కలిసి నటించడానికి ఆఫర్స్ రాలేదు. కొన్ని ల్లో రాజ్ తరుణ్ కు జోడీగా ఛాన్స్‌లు వచ్చాయి.

# విజయ్ సేతుపతి విశ్వరూపం చూస్తారు




విజయ్ సేతుపతి విశ్వరూపం చూస్తారువిజయ్ సేతుపతి నటిస్తున్న తన 50వ చిత్రం 'మహారాజ'. ఈ సినిమా రిలీజ్‌కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్‌ఫుల్ రోల్‌లో నటించారు. డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలో రిలీజ్ చేయనుంది. ఈ సినిమా ఈనెల 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్‌గా ప్రీరిలీజ్ ఈవెంట్‌ని నిర్వహించారు. హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ,'ఇది నా 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్‌తో ఉన్నాం. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం ఉంది' అని తెలిపారు. నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ,'ఇందులో ఫ్యామిలీ ఎమోషన్ ఉంది. మాస్, క్లాస్ ఉంది. మంచి సినిమా చుశామనే తృప్తిని ఇస్తుంది. విజరు సేతుపతి నటవిశ్వరూపం చూస్తారు' అని అన్నారు. 'విజయ్ సేతుపతి 50వ చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దర్శకుడిగా నేను పరిచయం కావడం చాలా ఆనందంగా ఉంది' అని దర్శకుడు నితిలన్ సామినాథన్ చెప్పారు.

# మహరాజ్ మాయ




లో స్కోరింగ్ మ్యాచ్‌లకు కేరాఫ్ అయిన న్యూయార్క్ పిచ్‌పై మరో సంచలనం నమోదైంది. దక్షిణాఫ్రికా జట్టు నిర్దేశించిన 114పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక బంగ్లాదేశ్ జట్టు ఓటమిపాలైంది. చివరి ఓవర్లో 11 పరుగులు చేస్తే బంగ్లాదేశ్‌దే విజయం కాగా.. కేశవ్ మహరాజ్ వేసిన బౌలింగ్‌లో 6పరుగులే రాబట్టి ఓటమిపాలైంది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 6వికెట్ల నష్టానికి 113పరుగులు చేయగా.. ఛేదనలో బంగ్లాదేశ్ జట్టు 20 ఓవర్లు పూర్తయ్యేసరికి 7వికెట్లు కోల్పోయి 109పరుగులే చేసింది. ఈ గెలుపులో దక్షిణాఫ్రికా జట్టు గ్రూప్-సిలో వరుసగా మూడో విజయాన్ని సొంతం చేసుకొని 6పాయింట్లతో టాప్‌లో నిలిచింది. టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఎంచుకొని పెద్ద తప్పిదమే చేసింది. బౌన్స్‌కు సహకరిస్తున్న పిచ్‌పై సఫారీ జట్టు తొలి నాలుగు వికెట్లను 23పరుగులకే కోల్పోయింది. ఓపెనర్ రీజా హెండ్రిక్స్(0)ను ఎల్బీగా వెనక్కి పంపిన షకిబ్.. మరో ఓపెనర్ క్వింటన్ డికాక్(18)ను బౌల్డ్ చేసి సఫారీ జట్టుకు పెద్ద షాకిచ్చాడు. 19 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయిన దక్షిణాఫ్రికాను తస్కిన్ దెబ్బకొట్టాడు. కెప్టెన్ ఎడెన్ మర్క్‌రమ్(4)ను బౌల్డ్ చేశాడు. ట్రిస్టన్ స్టబ్స్(0) సైతం ఔట్ కావడంతో దక్షిణాఫ్రికా పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ తర్వాత డేవిడ్ మిల్లర్‌కు జతగా హెన్రిచ్ క్లాసెన్ వచ్చి వీరిద్దరూ వికెట్ల పతనాన్ని అడ్డుకున్నా.. భారీ షాట్స్ కొట్టడంలో విఫలమయ్యారు. క్రీజ్‌లో కుదురుకున్నా క భారీ షాట్లు ఆడి జట్టు స్కోర్ 100 దాటించారు. అయితే.. తస్కిన్ అహ్మద్ ఓవర్లో డేంజరస్ క్లాసెన్.. రిషద్ బౌలింగ్‌లో మిల్లర్ బౌల్డ్ కావడంతో సఫారీ జట్టు 113కే పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ క్లాసెన్‌కు దక్కింది.

# ఆ గెలుపు చిరస్మరణీయం




**మన వార్త** పాకిస్తాన్‌పై గెలుపు చిరస్మర ణీయమని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అభిప్రాయపడ్డాడు. లో-స్కోరింగ్ గేమ్‌లో పటిష్ట పాకిస్తాన్‌పై గెలుపు బౌలర్లకే దక్కుతుందన్నాడు. ముఖ్యంగా పేస్ గుర్రం జస్ప్రీత్ బుమ్రాను పొగడ్తలతో ముంచెత్తాడు. అతడు టీమిండియా గెలుపుల్లో కీలకపాత్ర పోషిస్తున్నాడన్నాడు. పాకిస్తాన్‌తో ఆదివారం జరిగిన లో-స్కోరింగ్ మ్యాచ్‌లో టీమిండియా ఆరు పరుగుల తేడాతో సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశాడు. పాకిస్తాన్‌పై (4-0-14-3) అద్భుత బౌలింగ్‌తో చెలరేగిన బుమ్రా.. ఐర్లాండ్ (3-0-6-2) ఉత్తమ బౌలింగ్ గణాంకాలు నమోదు చేశాడని ఈ సందర్భంగా రోహిత్ గుర్తు చేసుకున్నాడు. పాకిస్తాన్‌కు నిర్దేశించిన 120పరుగుల లక్ష్యాన్ని కాపాడుకొనే క్రమంలో తొలుత కెప్టెన్ బాబర్ అజామ్(13)ను అద్భుత బంతికి ఔట్ చేశాడని, ఆ తర్వాత క్రీజ్‌లో నిలదొక్కుకొని పరుగులు రాబట్టుతున్న రిజ్వాన్(31)ను బౌల్డ్ చేసి మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడని అన్నాడు. ఇక చివర్లో ఇఫ్తికార్ అహ్మద్(5)ను ఔట్ చేయడం ద్వారా పాకిస్తాన్ విజయాన్ని భారత్‌వైపు తిప్పాడని కెప్టెన్ రోహిత్ శర్మ పొగడ్తలతో బుమ్రాను ముంచెత్తాడు. పాక్‌పై సంచలన విజయంలో కీలకపాత్ర పోషించిన బుమ్రా ఓ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన రెండో భారత బౌలర్‌గా నిలిచాడు. బుమ్రా టి20ల్లో 64మ్యాచుల్లో 79వికెట్లు తీశాడు. ఇక టీమిండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్. 80 మ్యాచుల్లో 96 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ఆ తర్వాత హార్దిక్ 78 వికెట్లతో మూడోస్థానంలో కొనసాగుతున్నాడు. నసావు కౌంటీ స్టేడియంలో ఆదివారం పాకిస్తాన్‌పై తొలిగా బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా కేవలం 119పరుగులకే కుప్పకూలగా.. స్వల్ప లక్ష్య ఛేదనకు దిగిన పాక్‌ను 20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 113 పరుగులే పరిమితం చేసిన సంగతి తెలిసిందే.

# తెరమిదికి కొత్త విషయం?



**మన వార్త** బాలీవుడ్ హీరోయిన్ పార్లమెంట్ సభ్యురాలు కంగనా రణౌత్ గత కొన్ని రోజుల నుంచి వార్తలో హాట్ టాపిక్ గా మారిపోతున్నారు అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే ఇటీవల కంగనా రనౌత్ పై ఏకంగా ఒక కానిస్టేబుల్ దాడి చేయడం సంచలనంగా మారిపోయింది. ఎయిర్పోర్టులోకి వెళ్తున్న కంగనా రనౌత్ చెంప చెల్లుమనిపించింది ఒక కానిస్టేబుల్. ఈ ఘటన సర్వత్రా చర్చనీయాంశంగా మారిపోయింది. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరు కూడా ఇదే విషయం గురించి చర్చించుకుంటున్నారు.అయితే కంగానాపై ఒక కానిస్టేబుల్ ఇలా దాడి చేయడం ఒక ఎత్తైతే ఈ దాడి ఘటనపై ఎంతో మంది ప్రముఖులు తమదైన శైలిలో స్పందిస్తున్న తీరు మరింత సంచలనగా మారిపోతుంది. కొంతమంది కంగనాపై చేయి చేసుకోవడం కరెక్టే అంటూ మద్దతుగా నిలుస్తూ ఉంటే.. మరి కొంతమంది ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్యంలో తగదు అంటూ కామెంట్లు చేస్తూ ఉన్నారు. అయితే ఇలా ఒక కానిస్టేబుల్ కంగానా చెంపపై కొట్టడం విషయం కు సంబంధించి ఇప్పుడు మరో ఇంటరెస్టింగ్ న్యూస్ వైరల్ గా మారిపోయింది. ఏకంగా కంగానా రనౌతే ఇలా చెంపపై కొట్టమని చెప్పిందట. అదేంటి ఆమె ఎందుకు చెబుతుంది అనుకుంటున్నారు కదా. అయితే ఆమె నేరుగా కాదు పరోక్షంగా ఇదే చెప్పిందంటే ఒక వార్త వైరల్ గా మారిపోయింది. గతంలో ఆస్కార్ ఈవెంట్లో భార్యను ఎగతాళి చేస్తూ యాంకర్ మాట్లాడినందుకు ఏకంగా విల్ స్మిత్ అనే హాలీవుడ్ నటుడు ఏకంగా స్టేజ్ పైకి హడావిడిగా వెళ్లి మరి అందరి ముందు యాంకర్ పై చేయి చేసుకున్నాడు. ఈ ఘటన ఎంత సంచలనంగా మారిపోయిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో స్పందించిన కంగనా విల్ స్మిత్ కొట్టడాన్ని సమర్థించారు. తల్లి చెల్లిపై జోకులు వేస్తే తాను కూడా ఇలాగే చేస్తాను అంటూ కామెంట్ చేశారు.

# మాటమీద నిలబడ్డ బాలయ్య...




**మన వార్త** నందమూరి బాలకృష్ణ వ్యక్తిత్వం గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. కొన్ని సందర్భాలలో ఆయన కొంత మంది పై దురుసుగా వ్యవహరిస్తాడు అని చాలా మంది అంటున్నారు.కానీ అది ఆయనకు ఒక వైపు మాత్రమే , ఆ ముందు జరిగిన సంఘటనల గురించి తెలియకుండా ఆయన ఎవరి పైనో కోప్పడిన విషయాన్ని మాత్రమే హైలెట్ చేస్తూ ఉంటారు. ఆయన చిన్న పిల్లడి లాంటి వారు. ఎవరికి అయిన సహాయం చేయడానికి అయినా అస్సలు వెనకాడరు అని ఆయన గురించి బాగా తెలిసిన వారు చెబుతూ ఉంటారు. అలాగే ఒక్క సారి మాట ఇచ్చిన తప్పరు అని చాలా మంది అంటూ ఉంటారు. ఇకపోతే బాలకృష్ణ మరోసారి తాను ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నట్లు తెలుస్తోంది.బాలకృష్ణ కొంత కాలం క్రితం బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన అఖండ అనే సినిమాలో హీరోగా నటించి బ్లాక్ బాస్టర్ విజయాన్ని అందుకున్న విషయం మనకు తెలిసిందే. ఇకపోతే ఈ మూవీ కి కొనసాగింపుగా అఖండ 2 అనే మూవీ ని తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే నిన్న బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా బాలయ్య , బోయపాటి కాంబోలో 4 వ మూవీ రూపొందబోతున్నట్లు అధికారిక ప్రకటన వచ్చింది. ఈ మూవీ ని 14 వీల్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ వారు నిర్మించబోతున్నట్లు అఫిషియల్ అనౌన్స్మెంట్ వచ్చింది. ఇకపోతే 14 రీల్స్ అధినేతకు బాలకృష్ణ చాలా రోజుల క్రితం నీకు ఓ మూవీ చేస్తాను అని చెప్పాడట.

# పాక్ మాజీ షాకింగ్ కామెంట్స్?



భారత చిరకాల ప్రత్యర్థిగా కొనసాగే పాకిస్తాన్ జట్టు ఒకప్పుడు వరల్డ్ క్రికెట్లో అత్యుత్తమ టీమ్స్ లో ఒకటిగా కొనసాగేది. కానీ గత కొంతకాలం నుంచి పాకిస్తాన్ జట్టు అంచనాలకు తగ్గట్లుగా రాణించడం లేదు.ఒకరకంగా చెప్పాలంటే చిన్న టీమ్స్ కంటే దారుణమైన ప్రదర్శన చేస్తూ విమర్శలు ఎదుర్కొంటుంది. దీనికంతటికి కారణం గత కొంతకాలం నుంచి పాకిస్తాన్ క్రికెట్లో నెలకొన్న గందరగోల పరిస్థితులు ఏకంగా క్రికెట్ బోర్డు అధ్యక్షుడి దగ్గర నుంచి ఏకంగా కోచింగ్ సిబ్బంది వరకు కూడా ఎప్పుడు ఎలాంటి అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటాయి కూడా అర్థం కాని పరిస్థితి అటు పాకిస్తాన్ క్రికెట్లో నెలకొంది.ఇంకోవైపు మొన్నటికి మొన్న బాబర్ ను కెప్టెన్సీ నుంచి తప్పించి మూడు ఫార్మాట్లకు ముగ్గురు కెప్టెన్లను నియమించింది పాకిస్తాన్క్రికెట్ బోర్డు. మళ్ళీ ఆ తర్వాత తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని బాబర్ కు సారధ్య బాధ్యతలు అప్పగించింది ఇలాంటి గందరగోళ పరిస్థితుల మధ్య పాకిస్తాన్ జట్టు ఇక్కడ వరల్డ్ కప్ లో కూడా చెప్పుకోదగ్గ ప్రదర్శన చేయడం లేదు. దీంతో ఆ జట్టు పై తీవ్ర స్థాయిలో విమర్శలు వస్తున్నాయి అని చెప్పాలి. అయితే ఇదే విషయంపై స్పందించిన పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ ఆఫ్రిది సంచలన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్ జట్టును ఎవరు నాశనం చేశారో తెలుసు.. టి20 వరల్డ్ కప్ తర్వాత అన్ని బయటపెడతాను అంటూ షాకింగ్ కామెంట్స్ చేశాడు. ప్రస్తుతం టి20 వరల్డ్ కప్ లో పాకిస్తాన్ జట్టు ప్రదర్శన పై విమర్శలు వస్తున్న తరుణంలో.. ఇప్పుడు ఆఫ్రిది చేసిన వ్యాఖ్యలు మరింత సంచలనంగా మారిపోయాయి. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాకిస్తాన్ యువ ఫేసెర్ మహమ్మద్ వసీం తో కలిసి ఆఫ్రిది పాల్గొన్నారు ఈ సందర్భంగా అఫ్రిది మాట్లాడుతూ పాక్ జట్టులో ఐక్యత లోపించడానికి కారణం చాలా విషయాలు వసీం కు తెలుసు.. నాకు కూడా తెలుసు. కానీ మేము ఇప్పుడు మాట్లాడలేము. వరల్డ్ కప్ తర్వాత ఓపెన్ గా మాట్లాడతా. మా వాళ్లే జట్టులో ఐక్యతను నాశనం చేశారు. ఇప్పుడు నేను ఏమన్నా మాట్లాడితే మా అల్లుడు షాహిన్ కు మద్దతుగా మాట్లాడుతున్నానని అంటారు. నేను అలా కాదు. నా కూతురు నా కొడుకు నా అల్లుడు తప్పు చేసిన వాళ్ళది తప్పు అని అంటాను అంటూ ఆఫ్రిది చేసిన కామెంట్స్ చర్చనీయాంశంగా మారిపోయాయి.

# పాకిస్తాన్ కథ ముగిసినట్లేనా?



ప్రస్తుతం ఎంతో ఉత్కంఠ భరితంగా జరుగుతున్న టి20 వరల్డ్ కప్ లో ప్రతి మ్యాచ్ కూడా క్రికెట్ ప్రేక్షకులకు అసలు సిసలైన ఎంటర్టైన్మెంట్ పంచుతుంది అన్న విషయం తెలిసిందే.అయితే ఇటీవలే వరల్డ్ క్రికెట్ ప్రేక్షకులందరూ కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ పైసా వసూల్ మ్యాచ్ గా నిలిచింది ఎందుకంటే చివరి వరకు ఎంతో ఉత్కంఠ భరితంగా సాగిన ఈ మ్యాచ్ అసలు సిసలైన క్రికెట్ మజాకి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది అని చెప్పాలి. అయితే ఈ మ్యాచ్ లో అద్భుతంగా రాణించిన టీమిండియా జట్టు లో స్కోరింగ్ లో కూడా ఘన విజయాన్ని అందుకుంది. ఇక ఎప్పటిలాగానే పాకిస్తాన్ పై పైచేయి సాధించింది.అయితే ఈ టి20 వరల్డ్ కప్ టోర్నీలో కొన్ని జట్ల ప్రదర్శన అత్యంత నిరాశ జనకంగా ఉంది అన్న విషయం తెలిసిందే. ఎందుకంటే టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగిన జట్లు చెత్త ప్రదర్శన చేస్తూ చివరికి టైటిల్ పోరులో అంతకంతకు వెనకబడిపోతున్నాయి అని చెప్పాలి. ఇక ఇలాంటి జట్లలో అటు పాకిస్తాన్ జట్టు ముందు వరుసలో ఉంది. వరల్డ్ కప్ మాజీ ఛాంపియన్గా కొనసాగుతున్న పాకిస్తాన్ ఈ వరల్డ్ కప్ లో కూడా అటు టైటిల్ ఫేవరెట్ గానే బరిలోకి దిగింది. ఈ క్రమంలోనే ఈ సారి అద్భుతంగా రాణించి తప్పకుండా టైటిల్ రేసులో అన్ని జట్ల కంటే ముందు ఉంటుందని ఆ దేశ క్రికెట్ ఫ్యాన్స్ అందరూ కూడా భారీగానే ఆశలు పెట్టుకున్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తూ ఉంటే ఈ టి20 వరల్డ్ కప్ లో పాకిస్తాన్ కథ దాదాపు ముగిసినట్లు కనిపిస్తుంది. ఎందుకంటే ఇండియా చేతిలో ఓటమితో ఆ జట్టు సూపర్ 8 అవకాశాలు మరింత సంక్లిష్టంగా మారిపోయాయి అని చెప్పాలి. అమెరికా గెలుపోవటములపై పాకిస్తాన్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ప్రస్తుతం గ్రూప్ ఏ లో భారత్, యూఎస్ఏ జట్లు మొదటి రెండు స్థానాలలో ఉండగా నాలుగవ స్థానంలో పాకిస్తాన్ ఉంది. సూపర్ 8 చేరాలంటే ఐర్లాండ్, కెనడా జట్లపై పాకిస్తాన్ తప్పనిసరిగా గెలవాలి. అదే సమయంలో టాప్ 2 లో ఉన్న యూఎస్ఏ.. ఆ ర్యాంకు నుంచి పడిపోవాలి లేదంటే పాకిస్తాన్ వరల్డ్ కప్ టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది అని చెప్పాలి.